## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు : కలెక్టర్ ప్రావీణ్య


సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ అక్టోబరు 1, ప్రభాతవార్త :** విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ప్రజలకు పండగశుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందోత్సాహాలను నింపాలని, చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. దుర్గాదేవి కృపతో అందరూ సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని కలెక్టర్ కోరారు. అందరూ శాంతియుత, ఆనందోత్సాహాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలని ఆమె

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట



వార్త

## అక్రమ క్రషర్స్‌ను నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వులు

### క్రషర్స్ యాజమాన్యానికి, సిఐకి హైకోర్టు ఉత్తర్వులు అందజేసిన రాళ్లకత్వ గ్రామ ప్రజలు

**జిన్నారం, అక్టోబరు 1, ప్రభాతవార్త :** జిన్నారం మున్సిపాలిటీ రాళ్లకత్వ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 286లో క్రషర్ యజమానులకు అక్రమ క్రషర్ పనులు నిలిపివేయాలని తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీచేసిందని గ్రామస్తులు తెలిపారు. శాంతియుత నిరసన వ్యక్తం చేశారు, హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ప్రత్యక్షంగా రాళ్లకత్వ గ్రామ ప్రజలు క్రషర్స్ యజమానులకు, జిన్నారం సిఐకు క్రషర్స్ అక్రమ పనులు నిలిపివేయాలని గ్రామస్తులందరూ కలిసి హైకోర్టు నోటీసులు అందజేశారు. అనంతరం జిన్నారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసి హైకోర్టు ఉత్తర్వులను చట్టబద్ధంగా అమలు చేయాలని, ఉత్తర్వులను నిరాకరిస్తే క్రషర్స్ యాజమాన్యంపై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమాలు చేపడతామని, ఏదైనా అవాంఛనీయ ఘటనలు తలెత్తుతే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖలు పూర్తి బాధ్యత వహించాల్సిందేనని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.


అర్బన్ పార్కు సందర్శించిన జాన్‌వెస్లీ తదితరులు

## నర్సాపూర్‌లో అర్బన్ పార్కును సందర్శించిన పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్

**నర్సాపూర్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** నర్సాపూర్ అటవీ ప్రాంతంలో ఏర్పాటుచేసిన అర్బన్‌పార్కును బుధవారం పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్, రూరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ జాన్ వెస్లీ సందర్శించారు. అర్బన్ పార్క్‌లోని కాటేజ్‌ల నిర్మాణాలను పరిశీలించిన అనంతరం వాచ్ టవర్‌ను ఎక్కి నర్సాపూర్ అటవీ అందాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఔషధ మొక్కలను పర్యాటకులకు కల్పించిన వసతుల వివరాలను అటవీశాఖ అధికారి రేంజ్ ఆఫీసర్ అరవిందును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నర్సాపూర్ అటవీ ప్రాంతంలో అర్బన్ పార్క్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి సెక్షన్ అధికారి సాయిరాం, ఎంపీ ఓ వైద్య శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చిన్నకోడూరులో రైల్వే స్టేషన్ ఏర్పాటు : ఎంపి

**చిన్నకోడూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయడానికి కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అంగీకరించారని మెదక్ ఎంపి రఘునందన్‌రావు బుధవారం తెలిపారు. చిన్నకోడూరులో రైల్వేస్టేషన్ ఏర్పాటుచేయడంవల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యాంగా ఉంటుందన్నారు. చిన్నకోడూరులో రైల్వేస్టేషన్ ఏర్పాటుకు మంజూరు ఇచ్చిన కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఎంపి రఘునందన్‌రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సంగారెడ్డిలో బిఎస్ఎన్ఎల్ రజతోత్సవ ఉత్సవాలు

**సంగారెడ్డి, అక్టోబరు 1,ప్రభాతవార్త:** బిఎస్ఎన్ఎల్ సంస్థ ప్రారంభమై 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో బుధవారం రజతోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రజతోత్సవాలను పురస్కరించుకని పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ కార్యాలయం నుంచి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ రాజేశ్వర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.కృష్ణ సాయితో పాటు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గామాతను దర్శించుకున్న బిజెపి నాయకులు


దుర్గామాతను దర్శించుకున్న నర్సాపూర్ బిజెపి నాయకులు

**నర్సాపూర్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నర్సాపూర్ ధర్మశాలలో ఏర్పాటుచేసిన దుర్గామాతను బిజెపి నేతలు దర్శించుకున్నాదర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్, మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్, జిల్లా కార్యదర్శి ఆంజనేయులుగౌడ్, నాయకులు శ్రీశైలం యాదవ్, గోపి, రవికిరణ్, మేఘరాజ్, క్రాంతియాదవ్, లక్ష్మణ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మదేవికి ప్రత్యేక పూజలు

**నర్సాపూర్, అక్టోబరు 1 , ప్రభాతవార్త:** దేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆలయంలో శ్రీరేణుక ఎల్లమ్మదేవికి పూజలు చేశారు. అనంతరం ధర్మశాలలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్‌గౌడ్, బిజెపి ఒబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు డి.ఆంజనేయులుగౌడ్, గౌడ సంఘం నాయకులు శ్రీనివాస్‌గౌడ్, పెద్ద రమేష్‌గౌడ్, గోపిగౌడ్, రాధాకృష్ణగౌడ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా సద్దుల బతుకమ్మ

**వెల్దుర్తి, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండలంలో బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఉదయాన్నే మహిళలు తంగేడు పువ్వులు, గునుక పువ్వు, బంతి పువ్వు, తీరక పువ్వులతో బతుకమ్మను ఏర్పాటు చేసి వీధులకవద్ద పెట్టి మహిళలు బతుకమ్మ ఆటను ఆడుతారు. మండలంలోని హస్తాపూర్, నెల్లూరు, యశ్వంతరావుపేట తదితర గ్రామాల్లో బుధవారం సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు నిర్వహించుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం గ్రామ చివరనగలు చెరువుల్లో నిమజ్జనం చేశారు. అలాగే మాసాయిపేట మండలంలో బతుకమ్మ సంబరాన్ని చేసుకున్నారు.

## నేడు మాంసం దుకాణాలు బంద్ చేయండి

### మున్సిపల్ కమిషనర్

చేర్యాల, అక్టోబరు 1, ప్రభాతవార్త : అక్టోబర్ 2 (నేడు) గాంధీ జయంతి సందర్భంగా జీవహింస చేయకూడదని మున్సిపల్ కమిషనర్ నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ అహింస దినోత్సవం సందర్భంగా పట్టణంలోని చికెన్, మటన్, చేపల దుకాణాలను మూసివేయాలని ఆయన తెలిపారు. దుకాణాలు తెరిచి మాంసం అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మాజీ ఎంపిటిసి కోటయ్యను పరామర్శించిన నర్సారెడ్డి

**జగదేవ్‌పూర్, అక్టోబరు1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్ గ్రామానికి చెందిన మాజీఎంపిటిసి కోటయ్య తల్లి భారతమ్మ గుండెపోటుతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి బుధవారం భారతమ్మ మృతదేహానికి నివాళులర్పించి కోటయ్యకు మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మహేందర్‌రెడ్డి, కొండపోచమ్మ డైరెక్టర్ జనార్ధన్ రెడ్డి, ధర్మారం మాజీ సర్పంచ్ మల్లేశం, బిసిసెల్ మండల అధ్యక్షుడు లోకేష్, నాయకులు శ్రీరాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, మనోజ్, కరుణాకర్, మహేందర్‌రెడ్డి, క్రాంతికుమార్, జంగని ఐలయ్య, బాలకృష్ణ ఉన్నారు.

# 'కోడ్'ను ఉల్లంఘించకండి

### నిఘా బృందాలకు కలెక్టర్ హైమావతి సూచన

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఎన్నికల షెడ్యూల్ మొదలుకొని ఫలితాలు వచ్చిన తర్వాత మళ్లీ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల కోడ్ ముగిసిందనే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కె.హైమావతి అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎఫ్‌ఎస్టి, ఎస్‌ఎస్టి, ఎంసిసి బృందాలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం రెండు దశలో ఎంపిటిసి, జడ్పిటిసి,మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికలకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏమి చేయాలో ఏమి చేయరాదో అన్ని నిఘా బృందాలు తెలుసుకోవాలని సూచించారు. ఓటర్లు ప్రశాంతవంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించకుండా పర్యవేక్షించడానికి ఎంసిసి బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంసిసి బృందానికి నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఓటర్లను మభ్య పెట్టడం, భయభ్రాంతులకు గురిచేయడంలాంటివి చేయకుండా నిఘా ఉంచాలన్నారు. ఎన్నికలు


మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

ముగిసేవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా అన్ని నిఘా బృందాలు పకడ్బందీగా విధులు నిర్వహించాలని చెప్పారు. నిఘా బృందాల పనితీరుపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పనిచేయాలన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ.50 వేల కంటే ఎక్కువ వెంట తీసుకవెళ్తే వాటికి సరైన పత్రాలు చూపించకపోతే సీజ్‌చేయాల తెలిపారు. లిక్కర్ సరఫరాపై నిఘా పెట్టాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, అడిషినల్ డిసిపి అడ్మిన్ కుశాల్కర్, జడ్పీ సీఈవో రమేష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు..పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

### సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, అక్టోబరు 1ప్రభాతవార్త :** స్థానిక సంస్థలకు ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రంగం అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ స్టేషన్స్, లొకేషన్‌లను సందర్శించి పరిస్థితులను సమీక్షించాలని చెడు నడత గలిగిన, గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించినవారిని బైండ్ ఓవర్ చేయాలని ఎన్నికలను ప్రభావితం చేసే మద్యం, డబ్బు మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి వీలులేదు. ఎన్నికల వేళ ప్రజలలో నమ్మకాన్ని, ధైర్యాన్ని నింపడంలో పోలీసులు కీలక పాత్ర వహించాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వాహణే లక్ష్యంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా యుతంగా వ్యవహరించాలని అన్నారు. ఎస్‌హెచ్‌ఓలు, తమ ఏరియాలో గల అన్ని పోలింగ్ లొకేషన్స్, స్టేషన్‌లను సందర్శించి, పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు తలెటకుండా అన్ని ఏర్పాట్లను చేయించాలన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన, వారిని సత్‌ప్రవర్తన కోరుతూ ముందస్తూ


వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

బైండ్ ఓవర్ చేయాలని, ఎన్నికలను ప్రభావిత చేసే డబ్బు, మద్యం, మరే ఇతర అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా ఎన్ఫోర్స్మెంట్ డ్యూటీలు నిర్వహించాలని అన్నారు. విలేజ్ పోలీసు అధికారి తమ కేటాయించిన గ్రామలపై పూర్తి అవగాహన కలిగి ముందస్తూ సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో నమ్మకం కలిగించడంలో పోలీసులుగా మన భాద్యత ఎంతగానో ఉందన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎన్నికలు శాంతియుతంగా జరిగే విధంగా భద్రత చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యం, యువతకు క్రికెట్ కిట్లు మొదలగు ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ పకడ్బందీగా చేపట్టాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టే ఎలాంటి చర్యలకు దిగిన సంబంధిత వ్యక్తులపై ఎంసిసి ఉల్లంగన కేసులు నమోదు చేయాలని చెప్పారు.

ఈ కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీ రఘునందన్‌రావు, ఇన్‌స్పెక్టర్లు సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 1 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. బతుకమ్మ పండుగలో చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరోజు ముందే వ్యవసాయ క్షేత్రాల నుండి తీసుకొచ్చిన గునుగు, తంగేడు, బంతితో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ప్రధాన కూడళ్లలో పెట్టి బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. సద్దుల బతుకమ్మ పండుగ హైదరాబాద్‌తోపాటు పలు గ్రామాల్లో సోమవారం, మంగళవారం నిర్వహించడంతో ఆడపడుచులు సొంత గ్రామాలకు చేరుకొని సంబరాలలో పాల్గొనడంతో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ యేడు గునుగు లభించకపోవడంతో ప్రజలు ఎక్కువగా బత్తి పూలతో బతుకమ్మలను పేర్చడం జరిగింది. గజ్వేల్ పట్టణంలోని 20వ వార్డులో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి సతీమణి, వార్డు మాజీ కౌన్సిలర్ వంటేరు గోపాల్‌రెడ్డి సతీమణి, డాక్టర్ పెంటాచారి సతీమణి తదితరులు పాల్గొనడం జరిగింది. మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు పెద్దఎత్తున జరిగాయి. గజ్వేల్ పట్టణంలోని మహిళలు రాత్రి పొద్దుపోయే వరకు ఆట పాటలతో ఆనందంగా గడిపి బతుకమ్మలను స్థానిక పాండవుల చెరువులో


20వ వార్డులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


నిమజ్జనం చేశారు. అనంతరం చెరువు వద్ద మహిళలు పసుపు బొట్టు ఇచ్చుకోవడంతో పాటు వారు తెచ్చుకున్న సద్దులను ఒకరికొకరు పంచుకున్నారు. కాగా సద్దుల బతుకమ్మ సందర్భంగా మున్సిపల్ అధికారులు పాండవుల చెరువు వద్ద విద్యుత్ దీపాలతో పాటు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# సిఎం రేవంత్‌రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడొద్దు

### ఉద్యోగుల పోరాటాలకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ఉద్యోగుల హక్కుల సాధన కోసం చేసే పోరాటాలకు ప్రతిపక్షంగా బిఆర్ఎస్ అండగా ఉంటుందని, సిఎం రేవంత్‌రెడ్డి తాటకు చప్పుళ్లకు భయపడొద్దని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సూచించారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగుల డిమాండ్ల సాధనకై బిఆర్ఎస్ అసెంబ్లీలో ప్రస్తావిస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న 5 డిఎలు విడుదల చేయడంతో పాటు పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులు హక్కులను అడిగితే సిఎం రేవంత్‌రెడ్డి భయభ్రాంతులకు గురిచేస్తూ పగబట్టి వేధింపులకు గురిచేస్తూ అక్రమ కేసులు పెడుతూ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని వాపోయారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు పెండింగ్‌లో పెట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన అభయహస్తం హామీలు నేడు భస్మాసుర హస్తంగా మారిందన్నారు.నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా జాబ్ క్యాలెండర్ విడదల చేయకుండా మోసం చేస్తున్న ఘనత సిఎంకే దక్కుతుందన్నారు. అందరి నోట్లో మట్టి కొడుతూ తనకు రావాల్సిన కమీషన్లు మాత్రం దంచి వసూలు చేస్తున్నారని ఆరోపించారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో పెట్టడంతో ఆసుపత్రుల్లో వైద్య సేవలు, కాలేజీలకు ఫీజు రీయంబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్‌లు


మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

ఇవ్వకపోవడంతో అవి బంద్, రేషన్ దుకాణాల డీలర్లకు కమీషన్ ఇవ్వకపోవడంతో వారు ధర్నాకు సిద్ధమవుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫీజు రీయంబర్స్‌మెంటు, ఆరోగ్యశ్రీ నిధులు వెంట వెంటనే విడుదల చేయడం జరిగిందన్నారు. పోలీసు స్టేషన్లకు అలవెన్స్‌లు బంద్ చేశారని అదే బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ అలవెన్స్‌లు ఇచ్చారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి పోలీసు స్టేషన్లకు అలవెన్స్‌లు బంద్ చేయడంతో వాహనాల్లో పెట్రోలు పోసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పోలీసులకు 14 డిఎలు, 5 సరెండర్ లీవులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. హోంగార్డులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని ఒక్క పోలీసు నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. కేంద్ర సర్కార్ సైతం రేవంత్‌రెడ్డి బాటలోనే నడుస్తుందన్నారు. కేంద్ర సర్కారు ఉత్తర భారతదేశాన్ని పట్టించుకుంటూ దక్షిణ భారతదేశాన్ని గాలికివదిలేసిందన్నారు. ఉత్తర భారతదేశంలో పండించే గోదుమలకు మద్దతూ ధర పెంచి తెలంగాణలో ఎక్కువగా పండించే వరి ధాన్యానికి మాత్రం మద్దతు ధర పెంచలేదన్నారు. గోదుమలకు పెంచిన విధంగానే వరికి మద్దతుధర పెంచాలన్నారు. ఉత్తర భారతదేశం రైతులకో న్యాయం..దక్షిణ భారత దేశం రైతులకో న్యాయమా అని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే వరి ధాన్యం ఎక్కువగా పండుతుందన్నారు. వరికి మద్దుతూ ధర పెంచడంలో రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే వరి ధాన్యానికి మద్దతు ధర పెంచి తెలంగాణ రైతులను ఆదుకోవాలన్నారు.

సమావేశంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, గుండు భూపేష్, శ్రీకాంత్‌రెడ్డి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఘర్షణ..ఒకరి మృతి

**అల్లాదుర్గం, అక్టోబరు 1, ప్రభాతవార్త:** సరదా కోసం మద్యం తాగి మత్తులో ఘర్షణ పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గడిపెద్దాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు కథనం ప్రకారం... గడిపెద్దాపూర్ గ్రామానికి చెందిన పుట్టి అంజయ్య, నాగారం లక్ష్మణ్‌లు మంగళవారం మద్యం తాగి డబ్బుల విషయంలో ఘర్షణ పడ్డాడు. ఈ ఘర్షణలో నాగారం లక్ష్మణ్ తలకు, చేతులకు బలమైన గాయం కావడంతో 108 వాహనంలో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**జోగిపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మద్యానికి బానిసై ఇంట్లో ఉరేసుకుని ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన జోగిపేటలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్ఐ పాండు కథనం ప్రకారం... జోగిపేట పట్టణంలోని మల్లన్నకాలనీకి చెందిన కుమ్మరి నరేష్(28)కు 2021లో వివాహం జరిగింది. పలు కారణాలతో భార్యతో విడాకుల అయ్యాక, నరేష్ మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అతడి సోదరుడు యాదగిరి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసున్నట్లు ఎస్ఐ పాండు పేర్కొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ కథనం ప్రకారం... మండల పరిధి శాలిపేటకు చెందిన రమేష్ (45) ద్విచక్రవాహనంపై చిన్నశంకరంపేట నుండి గవ్వపల్లి వెళ్తుండగా, మెదక్ నుండి చేగుంటకు వెళ్తున్న కారు రమేష్ వాహనాన్ని ఢీకొంది. దీంతో అతడి రెండు కాళ్లు విరిగి తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన రమేష్‌ను మెదక్‌కు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యుల సలహామేరకు మెరుగైన వైద్యం కోసం భాగ్యనగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొంతుతూ రమేష్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య యశోద ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి 18 సంవత్సరాలలోపు ముగ్గురు కొడుకులు ఉన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలు


గాయపడిన పోచయ్యను ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, అక్టోబరు 1,ప్రభాతవార్త:** విద్యుధాఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చిన్నశంకరంపేటలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన అరిగె పోచయ్య పట్టణంలోని ఫాంహౌస్‌లో పొలం పనులు పనిచేస్తుంటాడు. బోరు మోటారు నడవకపోవడంతో మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగలడంతో అరిగె పోచయ్యకు గాయాలుకాగా అక్కడ ఉన్న స్థానికులు 108కు సమాచారం అందించి ఏరియా ఆసుపత్రికి తరలలించారు.

## అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకుపోయిన కారు

### ఇద్దరికి తీవ్ర గాయాలు


అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకుపోయిన కారు దృశ్యం

**సిర్గాపూర్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** అతివేగంగా వెళుతున్న కారు అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకుపోయిన సంఘటనలో ఇరువురు వ్యక్తులు తీవ్ర గాయాలకు గురైన సంఘటన మండల పరిధిలోని వాసర్ గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం...నియోజకవర్గ కేంద్రమైన నారాయణఖేడ్ నుంచి ఇద్దరు వ్యక్తులు కారులో వాసర్ గ్రామం వైపు వెళుతున్న క్రమంలో అతివేగంతో అదుపుతప్పి రోడ్డు కిందకు దూసుకుపోగా కారులో ప్రయాణిస్తున్న ఇరువురు తీవ్ర గాయాలకు గురయ్యారన్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ ఆసుపత్రికి తరలించారు.

## తండ్రి చెంతకు తప్పిపోయిన బాలుడు

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 1 (ప్రభాతవార్త):** తప్పిపోయి వచ్చిన బాలుడి(8)ని గజ్వేల్ పోలీసులు అతని తండ్రికి అప్పగించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.సిఐ రవికుమార్ కథనం ప్రకారం తూప్రాన్ గ్రామానికి చెందిన పానాటి చరణ్(8) తప్పిపోయి గజ్వేల్‌కు రాగా బస్టాండ్ వద్ద అటు ఇటు తిరుగుతుండగా గమనించిన పోలీస్ సిబ్బంది ఆ బాలుడిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు తెలిపారు. అనంతరం వివరాలు తెలుసుకొని తండ్రి సత్తిని పిలిపించి పూర్తి విచారణ చేసి బాలుడిని అప్పగించినట్లు తెలిపారు. వారి పరిస్థితిని చూసి కొంత నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రేమ్‌దీప్, పోలీసులు పాల్గొన్నారు.


బాలున్ని తండ్రికి అప్పగిస్తున్న పోలీసులు

# విజయానికి ప్రతీక విజయదశమి

## ..మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

## ..దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 1, ప్రభాతవార్త:** విజయానికి ప్రతీక విజయదశమి అని, దసరా అనేది చెడును జయించి మంచిన సాధించటం జ్ఞానంతో విజయాన్ని చాటి చెప్పటం సంస్కృతికి నాంది అని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొంటూ మహిషాసురునిపై దుర్గామాత సాధించిన విజయానికి గుర్తుగా అమ్మవారిని కొలుస్తూ తలుస్తూ దేవీ శరన్నవరాత్రులను వివిధ అలంకరణలతో అలంకరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని అన్నారు. జిల్లా ప్రజలందరికి అమ్మవారి కరుణ కటాక్షలు కలగాలని అమ్మవారి చల్లని చూపులు మన అందరిపై ఉండాలని, జిల్లా ప్రజలందరికి అన్నింటా విజయం సిద్ధించాలని కోరుకుంటున్నట్లు, ఈ దసరా పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలు దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ మనుచౌదరి ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

## -జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్‌జైన్

**వికారాబాద్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :** ఎంపీటీసీ,జడ్పిటిసి, సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి)ని పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటీని, ఖర్చుల వివరాలు, ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీలవారికీ కలెక్టర్ వివరించారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ డి ఇ ఓ, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్ డిపిఓ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి మండలానికి అధికారుల ు నియమించడం జరిగిందని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్‌టి, వీడియో వింగ్, తదితర ఎన్నికల నిర్వహణ కమిటీలకు ప్రత్యేక అధికారుల ు నియమించి ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల సందర్భంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 08416-235291 ఫోన్ నెంబరుకు సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సుధీర్, లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి,డిపిఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్‌జైన్

# చిల్కూర్‌లో 'రియల్' దందా

## అనుమతి పొందిన లే అవుట్‌కు భిన్నంగా నిర్మాణాలు
## ఓ వెంచర్‌లో ప్రజావసరాలకు వదలాల్సిన పది వేల గజాలు మాయం
## కోట్లాది రూపాయలకు ప్లాట్లు విక్రయిస్తూ అక్రమార్జన
## అధికారుల పర్యవేక్షణ లేదని స్థానికుల మండిపాటు



చిల్కూర్ వెస్ట్‌సైడ్ వెంచర్ యొక్క మ్యాప్



పార్కు స్థలాలను కబ్జాచేసి 3వేల ఎకరాల్లో అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమనిర్మాణాలు

**మొయినాబాద్, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :** నివాస గృహ సముదాయాల నిర్మాణంలో ప్రభుత్వం విధించిన ప్రత్యేక నిబంధనలకు నీళ్లొదొలుతూ లాభార్జనే ధ్యేయంగా కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యవహరిస్తున్నారు. ఎక్కడ వెంచర్ వేసినా చట్ట ప్రకారం ఉన్న షరతులన్నీ పాటిస్తున్నామని అధికారులకు దరఖాస్తు చేసుకుని.. అనుమతులు తీసుకోవటం, ఆ తర్వాత ఇష్టారాజ్యంగా వ్యవహరించటం పరిపాటిగా మారుతోంది. ఈ విషయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమార్కులకు ఆడిందే ఆటగా ఉంది. తాజాగా మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని చిల్కూర్‌లో నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించిన ఓ వెంచర్ లే అవుట్ వ్యవహారం తెరపైకి వచ్చింది. రెవెన్యూ సర్వే నెం. 696లో నిర్మాణమైన భవన సముదాయాలకు చూపించిన స్థలంలో ప్రభుత్వానికి చూపించిన పబ్లిక్ పార్కులు, క్రీడా ప్రదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయి. వాటి కోసం వినియోగించాల్సిన మూడు వేల గజాల్లో భవన నిర్మాణాలు చేపట్టారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ వెంచర్ యాజమాన్యం చిల్కూర్‌లో 2006లో 94 ఎకరాలలో సామూహిక భవనాలు నిర్మిస్తామని ప్రభుత్వానికి నివేదించిందని తెలిపారు. అందులో 17 ఎకరాల 4 గుంటల భూమిని ప్రజల ఇళ్ల ప్లాట్ల కోసం, క్రీడా, పార్కు, శ్మశాన వాటిక, రోడ్ల కోసం, విద్యుత్ సంబంధిత అవసరాల కోసం మూడు వేల గజాల స్థలాన్ని కేటాయిస్తున్నట్టు చూపించారని పేర్కొన్నారు. నిర్మాణాలపై మున్సిపాలిటి అధికారుల తనిఖీలు లేకపోవడంతో ప్రజావసరాల కోసం కేటాయించిన వదిలిన కోట్ల రూపాయల విలువ చేసే భూములను సైతం ప్లాట్‌లుగా అమ్మేసుకుంటున్నారని తెలిపారు. ఈ విషయంపై మున్సిపాలిటి అధికారులకు, సబ్‌రిజిస్ట్రార్‌కి, తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం కనిపించలేదని నిరసన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా చిల్కూర్‌లో సాగుతున్న అక్రమ నిర్మాణాల అడ్డుకట్ట వేయాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొని బోల్తా

## ..ఒక యువకుడు మృతి, మరో యువకునికి తీవ్రగాయాలు

## ..లింగాపూర్ తండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం

**శామీర్‌పేట, అక్టోబరు 1, ప్రభాతవార్త ;** లింగాపూర్‌తండ సమీపంలో కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొని బోల్తా పడటంతో ఓ యువకుడు మృతిచెందగ, మరో యువకునికి తీవ్రగాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని లింగాపూర్ తండ సమీపంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన దొండ రాజు కుమారుడు దొండ తనుష్ (19) విద్యార్థి, అదే గ్రామానికి చెందిన అతని స్నేహితుడు బి.సాయిదీపక్(16) ఇద్దరు కలిసి బుధవారం ఉదయం డీజిల్ కోసం సాయిదీపక్‌కు చెందిన ఎపి29ఎవి2291నెంబరు గల కారులో మూడుచింతలపల్లికి వెళ్లి డిజిల్ కారులో నింపుకుని తిరిగి అద్రాస్‌పల్లి గ్రామానికి కారులో బయలు దేరగా లింగాపూర్‌తండ గ్రామ సమీపంలోకి చేరగానే ఆ కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడినట్లు తెలిపారు. దీంతో కారు డ్రైవర్ అయిన తనుష్ తల,కాళ్లు, శరీరభాగంలోని ఇతర బాగాలై గాయాలు అయి తీవ్ర రక్తస్రావం కావటం కాగ, తోటి స్నేహితుడు సాయిదీపక్‌కు భుజం, ముఖం, ఇతరు భాగాలపై గాయాలు అయి రక్తస్రావం అయినట్లు తెలిపారు. వారిని వెంటనే కీసరలోని లైఫ్‌లైన్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించగ దొండ తనుష్ మృతిచెందినట్లు తెలిపారని వారు ప్రకటించినట్లు పోలీసులు తెలిపారు. ఇక గాయపడిన సాయిదీపక్‌ను చికిత్స కోసం అల్వాల్‌లోని ఓజోన్ ఆసుపత్రికి తరలించినట్లు చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు ప్రమాదంలో కారు బొల్తా పడి దెబ్బతిన్న దృశ్యం

# అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి..

## దసరా పండుగ అందరి కుటుంబాలలో సంతోషాన్ని నింపాలి



పూజలు చేస్తున్న టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



శివాలయంలో హోమం చేస్తున్న భక్తులు



శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో భక్తులు

### ఆమనగల్లులో...

**ఆమనగల్లు, అక్టోబరు 1 ప్రభాతవార్త:** అమనగల్లు పట్టణంలో జరుగుతున్న దేవిశరన్నవ రాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈనెల 22న ప్రారంభమైన వేడుకలు బుధవారం నాటికి తొమ్మిదిరోజులకు చేరుకున్నాయి. పట్టణంలోని 15వార్డు శివాలయంనగర్ కాలనీలోని పురాతన శివాలయం జరుగుతున్న ఉత్సవాలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఆలయ పూజారులు చెరుకు శివకుమార్, చెరుకు అక్షయ్‌కుమార్‌లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలి కారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శివాలయం ఆవరణలో ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో సుంకిరెడ్డి వెంట ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, శివ, చంద్రశేఖర్, మల్లేశ్, ఆచారి వెంట కండె హరిప్రసాద్, గుర్రం కేశవులు, అప్పం శ్రీను, భీమనపల్లి దుర్గయ్య, శ్రీకాంత్‌సింగ్, ఎర్రవోలు మహేశ్, కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో....

ఆమనగల్లు పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో దసర పండుగ పురష్కరించుకుని నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బుధవారం అమ్మవారు మహిషాసురవర్ధిని అవ తారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకపూజలు, హోమాలతో శ్రీకన్యకపరమేశ్వరి ఆలయం విరజిల్లింది. కార్యక్రమంలో శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో ఆలయఅభివృద్ధి కమిటి అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మా, ప్రతినిధులు బికుమాండ్ల డాక్టర్ శ్రీనివాస్, మెండెం చంద్రశేఖర్‌గుప్త, నటరాజ్‌యాదయ్యగుప్త, ఆనంద్, కండె లింగయ్య, మేడిశెట్టి శ్రీధర్, కండె సుమన్ తదితరులు ఉన్నారు.

### అపరాజిత దేవిగా ..

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 1, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ శ్రీ గాయత్రీ దేవాలయంలో శరన్నరాత్రోత్సల్లో భాగంగా భక్తులకు అమ్మవారు బుధవారం పదవ రోజున అపరాజిత దేవి రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలయ ట్రస్టు సభ్యుడు బి. కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బి. సత్తిరెడ్డి, బి. జగన్‌మోహన్‌రెడ్డి, అబ్బవతి నర్సింహ, బి. రాజేశ్వర్‌రెడ్డి, జితేందర్ నాయక్, కేఎం. రెడ్డి, ఆలయ ట్రస్టు సభ్యులు సిద్ధి రాములు గుప్తా, వెంకటరావు, మోహన్‌రావు, పి. నర్సింహారావు, గాలి బిక్షపతి, వేణుగోపాల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

### మాడ్గుల మండలంలో...

**మాడ్గుల, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆర్కపల్లి గ్రామ పంచాయితీలో ప్రతిష్టించిన అమ్మవారు బుధవారం మహిషాసురమర్ధినిగా దర్శనమిచారు. ఈ సందర్భంగా అమ్మవారికి దండు శ్రీనవాస్‌గౌడ్ దంపతులు పూజనిర్వ హించారు. ఈ పూజ కార్యక్రమంలో దీక్ష భక్తులతో పాటు నాయకులు జమలాపురం రామకృష్ణ పిప్ప ల యాదయ్య, జగన్మోహన్‌గుప్త, వై శంకర్, ఏ శివ, అంతిరెడ్డి, శ్రీనివాస చారి పాల్గొన్నారు.

### తలకొండపల్లిలో..

**తలకొండపల్లి, అక్టోబర్ 1, ప్రభాత వార్త :** తలకొండపల్లి గ్రామ సమీపంలో వెలిసిన కాళికామాత అమ్మ వారిని తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బుధవారం దర్శించుకున్నా రు. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పద్మ నరసింహ. గోపాల్ నాయక్. లలిత జోగయ్య ఆలయ పూజారి శ్రీకాంత్, బారాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దండు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు

### కొత్తూరులో..

**కొత్తూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** బతుకమ్మతో తెలంగాణ సాంస్కృతిక వైభవం దసరా పర్వదినం అందరికీ ఆనందం నింపాలని మాజీ అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీలో జై భవాని సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా మాత మండపం వద్ద బుధవారం మాజీ



ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, స్థా నిక సీనియర్ నాయకులు కడెంపల్లి




శ్రీనివాస్ గౌడ్ దేవేందర్ యాదవ్ లతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అందరం కొత్తూరు మున్సిపాలిటీ తో పాటు మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం అమ్మ వారి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న దాన కార్యక్రమానికి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లా డుతూ, శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు. తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించడం సంతోషకరమని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు బతుకమ్మ ఆడి తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటు తున్నారని అన్నారు. ఈ దసరా పండుగ అందరి కుటుంబాలలో సంతోషాన్ని నింపాలని, ప్రతి ఒక్కరి కుటుంబసభ్యులు సంతోషంగా పర్వదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, బ్యాగరి యాదయ్య, టి శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి చారి, బండి కృష్ణ, శివ చారి, తదితరులు పాల్గొన్నారు.



### ఘట్‌కేసర్‌లో...

**ఘట్‌కేసర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లోని శ్రీరామ కళ్యాణ కామేశ్వరీ దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలో భాగంగా 8వ రోజు బుధవారం కామేశ్వరీదేవి శ్రీమహిషాసురమర్దినిదేవి రూపంలో భక్తులకు




శ్రీమహిషాసురమర్దినిదేవి రూపంలో



ఛండీహోమం నిర్వహిస్తున్న భక్తులు

దర్శనమిచ్చారు. గురువారం విజయదశమి సందర్భంగా మహాపూర్ణాహుతి, శివపార్వతుల కళ్యాణం, సాయంత్రం శమీపూజ నిర్వహిస్తామని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయంలో అర్చకులు శివకుమార్ ఆధ్వర్యంలో ప్రతిరోజు కళ్యాణకామేశ్వరీ దేవికి అభిషేకం, అర్చన మూలమంత్రహోమాలు, సాయంత్రం లలిత సహస్రనామాలతో కుంకుమార్చన నిర్వహిస్తున్నారు. దేవాల య ఆవరణలో ఛండీహోమం నిర్వహించగా ఆలయ కమిటీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి దంపతులు పాలొన్నారు. ఘట్‌కేసర్, ఎదులాబాద్, కొండాపూర్, ఎన్‌ఎఫ్‌సీనగర్, మాదా రం, అంకుశాపూర్, అవుషాపూర్, మర్రిపల్లిగూడ తదితర చోట్ల ఏర్పాటు చేసిన దుర్గామత మండపాల్లో అమ్మవారిని శ్రీమహిషాసురమర్ధిని దేవి రూపంలో అలంకరించగా భక్తులు దర్శనం చేసుకున్నారు. ఎన్‌ఎఫ్‌సీనగర్ విశ్వేశ్వరగిరి క్షేత్రంలో అమ్మవారు మహంకాళీ రూపంలో దర్శనమిచ్చారు. దసరా సందర్భంగా గురువారం శ్రీసద్గురు సాయినాథుని మహసమాధి ప్రత్యేక



అన్నోజిగూడ శ్రీ గాయత్రీ దేవాలయంలో అపరాజిత దేవిగా అమ్మవారు అలంకరణ

అర్చన, అభిషేకం, సాయంత్రం శమీపూజ జరుగుతుందని నిర్వహకులు శివకుమార్ తెలిపారు. మున్సిపల్ పరిధిలో మహర్నవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఘట్టుమైసమ్మగుట్ట దేవస్థానం, శివారెడ్డిగూడ, మర్రిపల్లిగూడ తదితర చోట్ల అమ్మవారి దేవాలయ ఆవరణలో పెద్ద సంఖ్యలో వాహనాలకు పూజలు చేశారు. దుకాణాలు, కంపెనీల్లో ఆయుధపూజలు ఘనంగా చేశారు. దసరా సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలో వస్త్ర దుకాణాలు, చెప్పులు, కిరాణ, పూజాసామాగ్రి, పూల విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. గురువారం విజయదశమి కాగా గాంధీ జయంతి రావడంతో మద్యం, బార్లు, మాంసాహారం హోటళ్లు, మాంసం, చికెన్ దుకాణాలు మూసి వేయాలని అధి కారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో బుధవారం అర్థరాత్రి వరకు మద్యం దుకాణాలు, మాంసం దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.

### శామీర్‌పేటలో...



శామీర్‌పేటలో శ్రీదుర్గామాత విగ్రహం వద్ద భక్తులు

**శామీర్‌పేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:** దసరా పండుగ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగ శామీర్‌పేటలో శ్రీదుర్గామాత విగ్రహం వద్ద పూజలు ఘనంగా జరిగాయి. బుధవారం శామీర్‌పేటలోని శ్రీదూర్గమాత విగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజలు ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీదుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత వారం రోజుల నుంచి నిత్య పూజలు రోజు వారీగ శ్రీ దురామాత అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. శామీర్‌పేటలోని నాయ కులు, యువకులు, మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

## మహిషాసురమర్దినిగా అమ్మవారు

**చిన్నశంకరంపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
శరన్నవరాత్రి ఉత్సవాల్లోభాగంగా మండలపరిధి కొర్విపల్లిలోని ఆలయంలో దుర్గాదేవి అమ్మవారు బుధవారం మహిషాసురమర్దిని రూపంలో దర్శనమిచ్చారు. అంబాజీపేట, మడూర్, చిన్నశంకరంపేటలో మాలధరులైన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మనూర్‌లో వాలీబాల్ టోర్నమెంట్


వాలీబాల్ టోర్నమెంట్‌కు సై అంటున్న క్రీడాకారులు

**మనూర్, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మనూర్‌లో సిద్దారెడ్డి యువ సైన్యం ఆధ్వర్యంలో బుధవారం వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం అయింది. గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని టిఎల్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు.సిద్దేశ్వర్ కొనియాడారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆటల్లో పోటీ పడాలని యు.సిద్దేశ్వర్, గంపల సిద్దారెడ్డి క్రీడాకారులకు సూచించారు. ప్రతి సంవత్సరం దసరా పర్వదినాల్లో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తూ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు కృషిచేస్తున్నట్లు గంపల సిద్దారెడ్డి పేర్కొన్నారు. క్రీడాపోటీల్లో ప్రతిభచాటిన క్రీడాకారులకు మొమెంటోలు, బహుమతులు అందచేస్తామన్నారు. కార్యక్రమంలో గంపల సిద్దారెడ్డి, డి.లింగం, శంకర్ జోషి, సంతోష్‌జోషి, నారాయణ, రాములు, విఠల్, సంగన్న, పీర్‌రెడ్డి, గణేష్, జ్ఞానేశ్వర్, విజయ, సంతోష్, సంజీవులు, పండరి, సురేష్, మహేష్, సిద్దారెడ్డి యువసేన బాధ్యులు పాల్గొన్నారు.

## రిటైర్ట్ వైస్‌చాన్స్‌లర్లకు సన్మానం


రిటైర్డ్ వైస్‌చాన్స్‌లర్లను సన్మానిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
కర్ణాటకలోని బసవ కళ్యాణ్‌లో గత వారంరోజులుగా కొనసాగుతున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి రిటైర్డ్ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ డాక్టర్ జయరాంరెడ్డి, హైద్రాబాద్ తెలుగు యూనివర్సిటీ రిటైర్డ్ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ తంగెడ కిషన్ రావులను పట్టణంలోని బసవమండపంలో లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్‌శెట్కార్, కార్యదర్శి రేకుళ్లి సుభాష్‌లు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందచేశారు. కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ బాధ్యులు సోమశేఖర్ పాటిల్, బసవరాజు మడపతి, బెండి శేఖర్, అశోక్‌కుమార్, బశెట్టి, కుంబార్ బస్వరాజ్, వీరయ్య మడపతి, భుజంగ్ బండప్ప తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్‌లో సీటు సాధించిన సంజన

**–విద్యార్థిని సన్మానించిన కాంగ్రెస్‌నేత**


సంజనను సన్మానిస్తున్న కాంగ్రెస్‌నేత రాములుయాదవ్

**జహీరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని హుగ్గెల్లి గ్రామానికి చెందిన హైదరాబాద్ సంజన తన ప్రతిభతో సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మెడిసిన్ విద్యను అందుకునేందుకు అర్హత సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన హైదరాబాద్ లక్ష్మారెడ్డి మొదటిసంతానం సంజన జహీరాబాద్ పట్టణ శివారులోని హోతి(కె) గ్రామంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 10వ తరగతి పూర్తిచేసిన సంజన ఇంటర్మీడియట్ హైద్రాబాద్‌లోని ఓ ప్రయివేట్ కళాశాలలో విద్యను అందుకుని 974 మార్కులు సాధించి నీట్ పరీక్షల్లో 478 ర్యాంకు సాధించి ఎంబిబిఎస్‌లో విద్యను అందుకునేందుకు అర్హత సాధించి అందరి మన్ననలు అందుకుంది. మెడిసిన్‌లో సీటు సాధించిన సంజనను కాంగ్రెస్ నాయకులు ఎంజి రాములుయాదవ్, కిషన్‌రాథోడ్, నరసింహారెడ్డి తదితరులు బుధవారం శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.

## మహిషాసురమర్దినిగా వనదుర్గాదేవి


చండీహోమంలో పాల్గొన్న భక్తులు

**పాపన్నపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాభవానీ మాత సన్నిధిలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులోభాగంగా బుధవారం నవమిని పురస్కరించుకొని అమ్మవారిని ఎరుపురంగు వస్త్రాలతో మహిషాసురమర్దినిగా అలంకరించారు. పెద్దయెత్తున మహిళలు దర్శించుకొని కుంకుమార్చనలో పాల్గొన్నారు.

**చండీహోమం...**
శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గోకుల్‌షెడ్‌లో చండీహోమం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మహిషాసురమర్దిని అవతారంలోని వనదుర్గాదేవిని దర్శించుకొని చండీహోమంలో పాల్గొని తరించిపోయారు.

**నేడు రాజరాజేశ్వరీదేవిగా...**
శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పదకొండవ రోజైన గురువారం దశమిని పురస్కరించుకొని శ్రీరాజరాజేశ్వరీదేవిగా (పసుపురంగు వస్త్రాలతో) దర్శనమివ్వనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## రాబోయే ఎన్నికల్లో బిజెపి అన్నిస్థానాల్లో పోటీచేస్తుంది

**–బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్‌గౌడ్**

**పాపన్నపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
స్థానికసంస్థల ఎన్నికలలో అన్నిస్థానాలలో బిజెపి అభ్యర్థులు పోటీలో ఉంటారని బిజెపి మెదక్‌జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం పాపన్నపేటమండల పరిధిలోని నార్సింగిలో రాబోయే ఎన్నికలను దృష్టిలోపెట్టుకొని కార్యాశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పార్టీ మండలశాఖ అధ్యక్షులు సంతోష్‌చారి అధ్యక్షతన కొనసాగింది. కార్యక్రమంలో మండలశాఖాధ్యక్షుడు సంతోష్‌చారి, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, బిజెవైఎం ఉపాధ్యక్షులు శ్రీరాం నరేష్, మాజీసర్పంచ్ ఇమ్మానియేల్ ప్రధానకార్యదర్శులు నాగభూషణం, లక్ష్మణరావు, బొక్కల భాగేష్, మల్లేశం, సీతానగర్ మల్లేశం, పెంటయ్య, వెంకట్ బాచారం వెంకట్, వడ్లభాగేష్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**నాగల్‌గిద్ద, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
మంజీరా పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. మండల పరిధిలోని గౌడగం జన్వాడ గ్రామ ప్రజలు మంజీర బ్యాక్ వాటర్‌తో అవస్థలు పడ్డారని తెలుసున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి అర్ధరాత్రి గ్రామానికి ట్రాక్టర్‌పై చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని, అందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామానికి చెందిన వ్యక్తికి సమస్య ఎదురైతే గ్రామస్థులందరు కలిసికట్టుగా సహకరించాలని సూచించారు. వరద ప్రవాహానికి గురైతే వెంటనే 101 టోల్‌ఫ్రీ నంబర్‌కు, లేదా తనకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్‌పాటిల్, మాజీసర్పంచ్ అనిల్‌పాటిల్, నాయకులు సంతోష్, హన్మంతు తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి గ్రామానికి చేరుకుని గ్రామస్థులకు పలు సూచనలు చేశారు.


ప్రజలకు జాగ్రతలు వివరిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

**–జిహెచ్‌ఎంసి కమిషనర్‌కు కార్పొరేటర్ వినతి**


వినతిపత్రం అందచేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో అభివృద్ధి పనులు నిర్వహించేందుకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని శ్రీసాయినగర్ కాలనీ థీమ్‌పార్క్‌లో టాయిలెట్స్, కమ్యూనిటీ హాల్‌కు రూ.25లక్షలు, కాకతీయనగర్ కాలనీలో సిసిరోడ్డుకు రూ.44లక్షలు, మయూరినగర్‌లో రోడ్డు నంబర్ 1,2లో సిసిరోడ్లకు రూ.30,20లక్షలు, అశోక్‌నగర్ వినాయక ఆలయం చుట్టుపక్కల సిసిరోడ్ గురించి రూ.34 లక్షలు (మొత్తం రూ.1.33కోట్లు) మంజూరు చేయాలని కమిషనర్‌కు వినతి పత్రం అందచేశామన్నారు. వినతిపత్రానికి కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామి ఇచ్చారన్నారు.

## మాంసవిక్రయాలు చేపడితే కఠినచర్యలు

**–మున్సిపల్ అధికారుల నోటీసులు**


మాంసం విక్రయదారులకు నోటీసులు అందచేస్తున్న దృశ్యం

**జోగిపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
ఈనెల 2న గాంధీజయంతి ఉన్నందున ఎవరూకూడా మాంసం విక్రయాలు చేపట్టకూడదని అందోలు–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ అధికారులు నోటీసులు జారీచేశారు. ఈమేరకు శానిటరీ ఇన్స్‌పెక్టర్ వినయ్ మాంసం విక్రయదారులకు కమిషనర్ ఆదేశాలతోకూడిన నోటీసులు అందచేశారు. చికెన్, మటన్, చేపల విక్రయదారులతోపాటు ఎవరూకూడా జీవహింసకు పాల్పడకూడదని హెచ్చరించారు. ఒకవేళ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మల్లన్నసన్నిధిలో నవరాత్రిరాత్రోత్సవాలు


హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడోరోజు గణపతిపూజతో ప్రారంభించి మంటప దేవత ఆరాధన, అమ్మవారికి విశేషంగా చతుష్షష్ట్యుపచార మహాపూజ, మహాపూర్ణాహుతి, అమ్మవారికి విశేషద్రవ్య సమర్పణ తదితర ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఎఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమార్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి భారతీయుడు దేశభక్తి కలిగి ఉండాలి


ఆర్ఎస్ఎస్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
ప్రతి భారతీయుడు దేశభక్తి కలిగి ఉండాలని ఆర్ఎస్ఎస్ మెదక్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ తోట రవి పేర్కొన్నారు, మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో బుధవారం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు, ఆర్ఎస్ఎస్ క్రమశిక్షణకు మారు పేరు అని, ఆర్ఎస్ఎస్ ఏర్పాటై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా నాగసానిపల్లిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో భారీర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఖండవ్యవస్థ ప్రముఖ బోలా శేఖర్ జిల్లా గ్రామీణ వికాస్ ప్రముఖ అంతమ్మగారి కృష్ణారెడ్డి, గ్రామశాఖ ముఖ్యశిక్షక్ పైతర దుర్గాప్రసాద్ ధ్వజ ప్రముఖ పోలబోయిన అజయ్ ఇతర స్వయంసేవకులు గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు


పెద్దమ్మతల్లిని దర్శించుకున్నవారిని శాలువాలతో సన్మానించిన దృశ్యం

**జోగిపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
దేవీనవరాత్రుల్లో భాగంగా మండల పరిధిలోని మాసానిపల్లికి చెందిన పెద్దమ్మతల్లి ఆలయాన్ని మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతికిరన్, ఐఎఎస్ వి.నాగిరెడ్డి, ఉమ్మడి మెదక్‌జిల్లా డిసిసిబి వైస్‌చైర్మెన్ పట్నం మాణిక్యంలు బుధవారం దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయకమిటీ చైర్మన్ పి.నారాయణ వారిని శాలువాలతో సన్మానించారు.

## అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిస్తున్న సిఎం

**–కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు**


విలేకరులతో మాట్లాడుతున్న పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అత్తు

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
పదేళ్లపాటు రాష్ట్రాన్ని పరిపాలించి దోచుకుతిన్న బిఆర్ఎస్ ప్రజలకు బాకీపడిందని కాంగ్రెస్‌పార్టీ పట్టణాధ్యక్షుడు ఎండి.ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నంతకాలం ప్రజలకు ఇచ్చినహామీలను అమలు చేయకుండా మోసంచేసిన బిఆర్ఎస్ ప్రజలకు బాకీపడిందన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కాపాడుకునేందుకు ప్రయత్నం చేస్తుందని చెప్పారు. అప్పుల రాష్ట్రాన్ని సిఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధిచేసి చూపిస్తున్నారని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు మధు, గయాజుద్దీన్, అర్షద్‌హుస్సేన్, బాబా, ఫరీద్ నజ్జు, ఫయాజ్ తదతరులు పాల్గొన్నారు.

# న్యాల్‌కల్‌లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**-గ్రామంలో ఆకట్టుకున్న పథసంచాలన్**


న్యాల్‌కల్ శ్రీకృష్ణ కన్వెన్షన్‌లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల దృశ్యం

**న్యాల్‌కల్, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీకృష్ణ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించి గణవేషలో ఉన్న స్వయం సేవకులు గ్రామంలోని పురవీధుల గుండా పథసంచాలన్ నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన పథసంచాలన్ చూపరులను ఆకట్టుకుంది. కుల, ప్రాంత, బేధాలు లేకుండా అందరం భరతమాత బిడ్డలం అని ఆర్ఎస్ఎస్ చాటి చెప్పిందని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపత దేవగిరి మహారాజ్, ఆర్ఎస్ఎస్ న్యాల్‌కల్ కార్యవాహ బోరంచ నవీన్, శ్రీశైలం, మున్నూర్ అశోక్‌లతో పాటు ఆయా గ్రామాల స్వయం సేవకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

**–టేక్మాల్ ఎయస్ఐ క్రిష్ణ**


సైబర్‌నేరాల పట్ల అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**టేక్మాల్, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని టేక్మాల్ ఎయస్ఐ క్రిష్ణ ప్రజలకు సూచించారు. బుధవారం టేక్మాల్ చౌరస్తాలో సైబర్ నేరాలపై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ విపరీతంగా పెరిగిందని, పిల్లలపై వీటిప్రభావం ఎక్కువగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు అప్రమత్తతతో ఉండాలన్నారు. సైబర్ మోసానికి గురైన బాధితులు 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సంప్రతించి ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. సైబర్‌నేరాల పట్ల అవగాహన ఉంటేనే వాటి నుంచి తప్పించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవదాస్, సిబ్బంది క్రిష్ణ, చిరంజీవి, రవీందర్, రాజేందర్ తదితరులున్నారు.

## అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబురాలు

**–బతుకమ్మలకు పూలు కరువు**
**–మినీ ట్యాంక్‌బండ్‌లో వైభవంగా బతుకమ్మ నిమజ్జనం**


బతుకమ్మ ఆడుతున్న మహిళల దృశ్యం

**కౌడిపల్లి, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామంతో పాటు ఆయా గ్రామాలల్లో బుధవారం సద్దులబతుకమ్మ పండుగ సంబురాలు అంబరాన్ని అంటినాయి. మినీ ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం చేయడానికి పెద్ద ఊరేగింపుగా సద్దుల బతుకమ్మలు తరలివెళ్లినాయి. మహిళలంతా సద్దుల బతుకమ్మలను ఘనంగా నిమజ్జనంచేశారు. బతుకమ్మల నిమజ్జనం కోసం మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఘాట్లు ఏర్పాట్లుచేసి, చెరువువద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గ్రామపంచాయతీ కార్యదర్శి, కారోబార్ యేల్లం, స్థానిక పోలీస్ సిబ్బంది తగుచర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో వ్యాపారస్థులు, రాజకీయ నాయకులు, గ్రామస్థులు, మహిళలు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు


గజగట్లపల్లిలో బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు

**చిన్నశంకరంపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని గవ్వలపల్లి, గజగట్లపల్లి తదితర గ్రామాలలో బుధవారం సద్దులబతుకమ్మ వేడుకలను మహిళలు వైభవంగా జరుపుకున్నారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబరాలు సద్దులబతుకమ్మతో ముగిశాయి. బతుకమ్మలను మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో చెరువుల్లో నిమజ్జనం చేశారు.

## హద్నూర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ


సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్న మహిళలు

**న్యాల్‌కల్, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని హద్నూర్ గ్రామంలో బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం గ్రామశివారులోని చెరువులలో బతుకమ్మలను నిమజ్జనంచేశారు.

## మహిషాసురమర్దినిగా శ్రీవిద్యాధరి

**–ప్రత్యేక పూజలు చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ దంపతులు**


ఆలయంలో హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

**వర్గల్, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన వర్గల్‌లోని శ్రీవిద్యాసరస్వతి క్షేత్రంలో శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో అష్టోత్తర శతకలశాభిషేకం ఘనంగా నిర్వహించగా, వేదవిద్యార్థులు, ఆలయపండితులు, దీక్షాధారులు, భక్తులనృత్యాలు కనువిందుచేశాయి. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతిపూజ, స్వస్తి పుణ్యాహవచనము, 108 కలశప్రతిష్ఠ, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం సిద్ధాంతి చంద్రశేఖరశర్మ నేతృత్వంలో అమ్మవారికి మహాకలశాభిషేకం చేశారు. కాగా, సాయంత్రం కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా వారిని అమ్మవారిశేషవస్త్రంతో సత్కరించారు.

## గుండెపోటుతో దేవాదాయశాఖ స్వీపర్ మృతి

**పాపన్నపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:**
దేవాదాయ ధర్మాదాయశాఖలో సక్రమంగా విధులు నిర్వర్తించి ఇంటికి వెళ్ళిన ఓచిరుద్యోగి గుండెపోటుతో మృతిచెందడంతో ఆలయ అధికారులు దిగ్భ్రాంతిచెందారు. స్వీపర్ నర్సింలు అకాలమృతి పలువురిని కలచివేసింది. ఈవిషయం తెలుసుకున్న ఆలయ అధికారులు వెంటనే ఆయన కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపి అంత్యక్రియల నిమిత్తం రూ.30వేల ఆర్థికసహాయం అందజేశారు.